రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు



మహబూబాబాద్ రూరల్: ప్రచారంలో మాట్లాడుతున్న మురళీనాయక్



నెల్లికుదురు: మీట్యాతండాలో ప్రచారం చేస్తున్న మురళీనాయక్

● కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి కోరారు. మండలంలోని హజారియాతండా, వీఎస్ లక్ష్మీపురం, జంగిలిగొండ, కేవులతండా, రోటిబండా తండా, సాదుతండాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడతూ.. బీఆర్ఎస్ నేతల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. రెండుసార్లు ప్రజలు కేసీఆర్‌కు అవకాశం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గూగుల్ మ్యాప్ మీద చూపించి, కోట్ల రూపాయలు తెలంగాణ ప్రజల సొమ్మును కాజేసిన ఘనుడు కేసీఆర్ అన్నారు. చేతి గుర్తుకు ఓటేసి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పిల్లి సుధాకర్, దేవరం ప్రకాష్ రెడ్డి, మీసాల వెంకన్న, సురేష్, జామ్లా, రములు, వెంకన్న, పుణ్యపుర్తి ఐలయ్య, పచ్చిపాల లింగన్న, ముడారి బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు మురళీనాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ పార్టీకి ఆదర్శ రైతుల మద్దతు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్‌ను మహబూబాబాద్ నియోజకవర్గ ఆదర్శ రైతులు పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిశారు. కాంగ్రెస్ పార్టీ తమను గుర్తుంచుకుని మేనిఫెస్టోలో పెట్టినందుకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం

బడుగుబలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పి.వినయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధులు మద్ది శ్రీనివాసరెడ్డి, అనిల్ కుమార్, నాయకులు వేం వాసుదేవరెడ్డి, లక్ష్మీనారాయణ, సురేష్, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి

అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ భూక్య ఉమా, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి అన్నారు. మురళీనాయక్ గెలుపు కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని 13, 14, 18, 19, 23 వార్డుల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నాయకులు శ్రావణ్, వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పోతరాజు రాజు, బుజ్జివెంకన్న, జిన్నారెడ్డి పద్మజ, లకావత్ పద్మ, విజయలక్ష్మి, స్వర్ణలత, ఉపేందర్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: ప్రచారం చేస్తున్న భూక్య ఉమా, అజయ్‌సారథిరెడ్డి

ప్రతికార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

నెల్లికుదురు: బీఆర్ఎస్ అవినీతి పాలనను తరిమికొట్టాలంటే కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మురళీనాయక్ కోరారు. మండలంలోని రత్తిరాం తండా, సీతారాంపురం, ఇనుగుర్తి మండలం మీట్యాతండాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. భూకబ్జాలు చేసిన శంకర్‌నాయక్‌ను ఇంటికి పంపించాలంటే చేతి గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు విజయ్ సారథి, అజయ్ సారథి, వెంకన్న పాల్గొన్నారు.

అభివృద్ధికి నిర్వచనం బీఆర్ఎస్

● మంత్రి సత్యవతి రాథోడ్

గూడూరు: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిర్వచనం సీఎం కేసీఆర్ పాలన అని మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మండలంలోని చిర్రకుంటతండా, పడమటితండా, పొనుగోడు, అయోధ్యపురం గ్రామాల్లో మంగళవారం మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు ప్రచారం నిర్వహించారు. ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటు తరువాత ఏర్పడిన బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిన విషయం ప్రజలు గుర్తించారన్నారు. శంకర్‌నాయక్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అంతకు ముందు శంకర్‌నాయక్ స్థానిక సనాతన శివాలయంలో తన గెలుపు కోసం పూజలు చేశాడు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వేం వెంకటక్రిష్ణారెడ్డి, ఎంపీటీసీ నూకల రాధిక సురేందర్, జెడ్పీటీసీ సుచిత్ర, నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ హిమబిందు, జెడ్పీ కోఆప్షన్ ఖాసీం పాల్గొన్నారు.



గూడూరు: ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన శంకర్‌నాయక్

బీఆర్ఎస్‌తో అభివృద్ధి

మహబూబాబాద్: బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మంగళవారం ఆమె ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, నాయకులు వెంకన్న, జనార్దన్, రాజు, ఉపేంద్రమ్మ పాల్గొన్నారు.

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

ప్రజలు సుఖశాంతులతో జీవించాలని హోమం చేసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే పాత క్యాంపు కార్యాలయంలో మంగళవారం హోమం నిర్వహించారు.

శంకర్‌నాయక్‌ను గెలిపించాలి

నెహ్రూసెంటర్: బానోత్ శంకర్‌నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో వారు మంగళవారం సమావేశం నిర్వహించారు. క్యాక్రమంలో ఎంఆర్‌పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కోండ్ర ఎల్లయ్య, ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగుర్తి సుధాకర్, ఎంహెచ్‌డీ రాష్ట్ర కార్యదర్శి దర్శనం రామకృష్ణ, ఎస్సీ, ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నాల యుగేందర్, సోమారపు వీరస్వామి పాల్గొన్నారు.



గూడూరు: బోనాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

డీసీసీ అధికార ప్రతినిధిగా భాస్కర్



మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని రామచంద్రాపురం కాలనీకి చెందిన కాట భాస్కర్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించామని డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి మంగళవారం తెలిపాడు.

బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్



బయ్యారం: బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా బయ్యారానికి చెందిన నాయిని శ్రీనివాస్‌ను నియమిస్తూ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ మంగళవారం ప్రకటించాడు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వెంకన్న



గూడూరు: కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని బొల్లెపల్లికి చెందిన చిట్టి వెంకన్నను నియమిస్తూ మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ ఉచ్చులు తగిలి ఇద్దరికి తీవ్రగాయాలు

కొత్తగూడ: అడవి పందుల నుంచి పంటను కాపాడుకోవడానికి రైతు అమర్చిన విద్యుత్ ఉచ్చులు తగిలి ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన కొత్తగూడ మండలం గుంజేడులో మంగళవారం వెలుగుచూసింది. వివరాలు.. ముసలమ్మ దేవాల సమీపంలో వేసిన పంటలను అడవి పందుల నుంచి కాపాడుకోవడానికి రైతులు విద్యుత్ ఉచ్చులు అమర్చారు. సిరబోయిన వీరస్వామి, శ్రీధర్ పనుల నిమిత్తం పొలాల వద్దకు వెళ్లారు. ముందుగా వీరస్వామి కాలుకు విద్యుత్ వైర్ తగలడంతో గమనించిన శ్రీధర్ కర్రతో వైర్‌ను కొట్టాడు. వైర్ తెగి శ్రీధర్ వేళ్లపై పడింది. శ్రీధర్ చేతి వేళ్లు తెగిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరస్వామి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆస్పత్రికి తరలించారు. కోమాలోకి వెళ్లినట్లు వైద్యులు తెలిపారు.

తెగులుతో ఎండిపోతున్న మిర్చితోటలు

గార్ల: మండలంలో మిర్చితోటలకు వేరుకుళ్లు తెగులు ఆశించడంతో ఎండిపోతున్నాయని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌని భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని మద్దివంచ గ్రామంలో ఎండిపోతున్న మిర్చితోటలను పార్టీ నాయకుల బృందం సందర్శించింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఎకరం తోటకు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టారని, తీరా పంట చేతికొచ్చే దశలో తెగుళ్లు సోకి తోటలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎండిపోతున్న మిర్చితోటలను సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులు సందర్శించి సర్వే చేపట్టి రైతులకు పరిహారం అందేలా కృషి చేయాలని ఎన్డీ నాయకులు డిమాండ్ చేశారు. తోటలను సందర్శించిన వారిలో ఎన్డీ నాయకులు కుసిని బాబూరావు, భావ్‌సింగ్, సీహెచ్ కృష్ణ, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



మిర్చితోటను పరిశీలిస్తున్న నాయకులు

పేదింటి బిడ్డను గెలిపించండి

● మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు/ములుగు రూరల్: ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ములుగు అభ్యర్థిగా నిలబడిన పేదింటి బిడ్డ బడే నాగజ్యోతిని గెలిపించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మల్లంపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో ఆమె మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసింది సీఎం కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలో గతంలో ఉన్న ఎమ్మెల్యే చేసింది ఏమి లేదని అన్నారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ చందా కుమారస్వామి, దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ సతీమణి రమాదేవి పాల్గొన్నారు.

ములుగు: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ నియోజవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ముదిరాజ్ మహాసభ నాయకులు పోచంపల్లి సమక్షంలో మంగళవారం పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గంలో 40వేలకు పైచిలుకు ముదిరాజ్‌ల ఓట్లు ఉన్నాయని పూర్తి స్థాయిలో నాగజ్యోతికి ఓట్లు పడేవిధంగా చూస్తామని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుగు ఏర్ల వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర ధరంసింగ్, రాజునాయక్, సర్పంచ్ రాజయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.



ములుగు: మాట్లాడుతున్న మంత్రి సత్యవతి

ఏటూరునాగారం: నియోజకవర్గ అభివృద్ధి బడే నాగజ్యోతితోనే సాధ్యం అవుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 6, 7వ వార్డులో దాదాపు వంది మంది పార్టీలో చేరగా లక్ష్మీనర్సింహారావు ఆహ్వానించారు. మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీసలీం, ఎంపీపీ విజయ నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, రాంనర్సయ్య, ఎంపీటీసీ కుమ్మరి స్వప్నచంద్రబాబు, నాయకులు ప్రదీప్‌రావు, కిరణ్, బోజారావు, రఘు, చిన్ని, నర్సయ్య, పుల్లయ్య, రాజేందర్, ఎజాజ్, విజయ్ పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నరెడ్ల అశోక్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆదేశాలతో అశోక్ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం బుట్టాయిగూడెం గ్రామ అధ్యక్షుడు సునార్కని సుధాకర్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంక అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో కేసీఆర్, ములుగులో బడే నాగజ్యోతి గెలువాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, నాయకులు చిన్నకృష్ణ, సంతోష్, నరేష్, వెంకటయ్య, సమ్మయ్య, మహేష్, సంతోష్, వెంకటేష్, చంటి, రాజబాబు, లక్ష్మీపతి పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాగజ్యోతి

బీఆర్ఎస్‌లో చేరిక

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ పులి కల్యాణ్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీ కుక్కల శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకుడు శివరాజ్ అధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి సమక్షంలో జిల్లా కేంద్రంలో పార్టీలో చేరారు.

ఉద్యోగాలు రావాలంటే బీజేపీ రావాలి

● ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్‌నాయక్

నెల్లికుదురు: యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, నిరుపేదలకు ఇల్లు నిలబడాలన్నా బీజేపీ అధికారంలోకి రావాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుస్సేన్‌నాయక్ ఓటర్లకు విజ్ఞప్తి చేశాడు. ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం, చిన్నముప్పారం, చిన్ననాగారంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించాడు.



నెల్లికుదురు: ప్రచారంలో మాట్లాడుతున్న హుస్సేన్‌నాయక్

ఆరు గ్యారంటీలు ఉత్తి ముచ్చటే

మహబూబాబాద్ అర్బన్: కాంగ్రెస్ ప్రకటించే ఆరు గ్యారంటీలు ఉత్తి ముచ్చటే అని బీజేపీ రాష్ట్ర నాయకుడు వి.రాజవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలేరు పనిచేసే వారికే టికెట్లు కేటాయించారని, పార్టీ కోసం కష్టపడే వారికి టికెట్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్‌నాయక్‌ను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జినక రామ్మూర్తి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభ విజయవంతం చేయాలి

జిల్లా కేంద్రంలో ఈనెల 27న ప్రధాని నరేంద్ర మోదీ సకల జనుల విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావు, మానుకోట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తాళ్లపూసపల్లి రోడ్డులో సభ ప్రాంగణం స్థలంను మంగళవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. సభను విజయవంతం చేయడానికి భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సురేష్ రెడ్డి, మాజీ ఐఏఎస్ రామచంద్రు నాయక్, అశోక్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావు, శ్యాంసుందర్ శర్మ, శోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి సంగీత, నాయకులు పాల్గొన్నారు.

హుస్సేన్‌నాయక్‌ను గెలిపించాలి

హుస్సేన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్ అన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో బీజేపీ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. నాయకులు రవి, అమల, సురేందర్, ప్రమీల, శ్వేతా, నర్మద, జయసుధ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

డోర్నకల్: ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ డోర్నకల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రైల్వే స్టేషన్ సెంటర్ నుంచి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఏపీఎం శంకర్ నాయక్, సీహెచ్ఓ వీరబాబు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ



కేసముద్రం: కేసముద్రంవిలేజ్ జెడ్పీ హైస్కూల్‌కి చెందిన విద్యార్థిని జి.రాజేశ్వరి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి తెలిపాడు. ఇటీవల మెదక్ జిల్లా తుప్రాన్‌లో జరిగిన సబ్ జూనియర్ (అండర్–14)అసోసియేషన్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ద్వితీయస్థానం దక్కగా, ఈ విజయంలో రాజేశ్వరి ముఖ్యభూమిక పోషించింది. ఈమేరకు మంగళవారం విద్యార్థిని, పీఈటీ రామన్నను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

గెలిపిస్తే మంత్రిగా తిరిగి వస్తా..

● ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

వెంకటాపురం(ఎం): రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తనను గెలిపిస్తే మంత్రిగా తిరిగి వచ్చి అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపూర్, రామారావుపల్లి, వెంకటేశ్వర్లపల్లి, బుర్గుపేట, రామకృష్ణాపూర్, ఆనందపూర్, పట్వారుపల్లి, లక్ష్మీదేవిపేట గ్రామాల్లో సీతక్క ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంత మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చి బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేసి రూ.కోట్లు ఖర్చు చేసిన ములుగులో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు నాయిని భరత్ సీతక్కకు మద్దతు పలికి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు మల్లాడి రాంరెడ్డి, మండలాధ్యక్షుడు సూర్యనారాయణ, నాయకులు బండి శ్రీనివాస్, అయిలయ్య, రవి పాల్గొన్నారు.

సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించాలి

గోవిందరావుపేట: సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని బుస్సాపూర్ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలెం యాదగిరి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.



వెంకటాపురం(ఎం): మాట్లాడుతున్న సీతక్క

ఏటూరునాగారం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క తరఫున మండల నాయకుడు మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నర్సయ్య, లక్ష్మణ్, భాగ్య పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని కమలాపురంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య సమక్షంతో చైతన్య ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు ఎండి మైమూద్ ఆధ్వర్యంలో 70 మంది మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని సోమయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు తూడి భగవాన్‌రెడ్డి, నర్సింహారావు, సంపత్, శివ, నూకల రాజేష్, అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మహబూబాబాద్ రూరల్: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు పెరిగి పరిపాలన గాడి తప్పిందని ఉమ్మడి వరంగల్ పార్లమెంటు మాజీ సభ్యుడు రామసహాయం సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మాధవాపురం గ్రామంలో గల ఆయన నివాసంలో మంగళవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, వెంకటరెడ్డి, రవి, కృష్ణారెడ్డి, మల్సూర్, గంగులు, అన్వేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు గవర్నర్ ఉత్తరాలు

కేసముద్రం: మండలంలోని నర్సింహులగుడెం జీపీలో గల ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు, దీపావళి శుభాకాంక్షలతోపాటు, ఉన్నతస్థాయికి ఎదగాలంటూ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన సంతకంతో ఉత్తరాలను పంపినట్లు హెచ్ఎం కొడిపాక రమేష్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలి

తొర్రూరు: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలని ప్రజాపంథా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను మంగళవారం డివిజన్ కేంద్రంలో స్థానికులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఇరుగు అనిల్, గద్దల వెంకటయ్య, యాకసోములు, పూల్‌సింగ్, భీమా, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదు

గార్ల: ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పి. సోమయ్య పిలుపునిచ్చారు. మంగళవారం గార్లలో సీపీఎం పార్టీ అభ్యర్థి దుగ్గి కృష్ణ ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, మండల కార్యదర్శి శ్రీనివాసరావు, కవిత, ఉపేందర్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

డోర్నకల్: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంచంద్రునాయక్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నెహ్రూనాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని తెల్లబండతండా, చిలుకోడు, కన్నెగుండ్ల, టీకులతండా, గుర్రాలకుంట, ఉయ్యాలవాడ, గొల్లచర్ల శివారు తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

దంతాలపల్లి: మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ దర్శనాల సుశ్మిత రవీందర్ అధికార పార్టీని వీడి తన అనుచరులతో మంగళవారం డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

టీబీ ల్యాబ్ తనిఖీ

డోర్నకల్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీబీ ల్యాబ్‌ను మంగళవారం ప్లాన్ ఇండియా సప్లై మేనేజర్ అంబి శ్రీనివాస్ తనిఖీ చేశారు. టీబీ మందులు, రోగుల వివరాలు, వారికి అందుతున్న సేవల గురించి విచారించారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాధ్విజతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వీరబాబు, టీబీ ఉపర్‌వైజర్ వెంకన్న, ఎస్‌టీఎల్ఎస్ మంగీలాల్, జయరాం పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శి అనసూర్య మృతి



అనసూర్య (ఫైల్)

కేసముద్రం: మండలంలోని ధన్నసరి గ్రామానికి చెందిన పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య (55) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు మండల వెంకన్న, ఎస్కే.బాబు, శివారపు శ్రీధర్, బ్రహ్మచారి, తదితరులు సంతాపం తెలిపారు.

సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



సాక్షి నెట్‌వర్క్: మరిపెడ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్‌కు మద్దతుగా సభకు వాహనాల్లో వెళ్లారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, నున్నా రమణ, ఎంపీపీ ఓలాద్రి ఉమా, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మైదం దేవేందర్, నాయకులు కాలసాని దామోదర్‌రెడ్డి, టేకుల యాదగిరిరెడ్డి, జెడ్పీటీసీ బండివెంకటరెడ్డి, ముండ్ల రమేష్, పిచ్చిరెడ్డి, గుగులోత్ రవి, నూకల, మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, తదితరులు పాల్గొన్నారు.